[redacted]

పాతనోట్లువుంటేఖర్చుపెడదామన్నతెగింపు ఇంకెప్పుడూ రాదేమో.ఇట్లాగే రెండునోటు కోసం ఖర్చుపెడుతూపోతే ఇంటికి వెళ్ళ డానికి ఛార్జీలకు మిగలవు అనుకున్నాను.

రోడ్డుమీద ఆడపిల్లలవెనక ఛె ళు కు లు విసురుతున్నారు మగపిల్లలు.

"అబ్బ సిస్టర్ ఎంత తెల్లగా ఉందో— అదే-మీగౌను" అన్నదొక కంఠం.

"మీ పళ్ళే అంత అందంగాఉంటే...." అంటూ ఆపింది వేరొక కంఠం. చివరికి ఘొల్లు మన్నాయి మిగిలిన కంఠాలు.

'ప్చ్. కాలం పాడయిపోయింది' అను కున్నా.రెండు కాగితం మళ్ళీ గుర్తొచ్చింది. ఇట్లాగే నలిగిన ఒక నోటు తీసుకుని అది ఎవ్వరూ తీసుకోనకపోతే, ఆ వి ష య ం పెళ్ళానికి తెలిస్తే కొంపలంటుకుంటాయని భయపడి ఆ నోటుని చింపేసిన మా పక్క నున్న రావుగారు గుర్తుకొచ్చేసరికి గుండె చెరువయింది.

లాభంలేదనుకొని ఇందాకటి హోటల్‌కి నడిచాను. కౌంటర్‌లో వ్యక్తి నా వంక అదోలా చూశాడు. బిల్, ఆ పాత రెండు నోటు సీరియస్‌గా ఇచ్చాను ఆ వ్యక్తికి.

వాడు ఎగా దిగా నోటువంక చూచి లాభం లేదు మరొక టిమ్మన్నాడు. మండిపోయింది నాకు. ఇందాక మీరేకదండి నాకు అంట గట్టింది— మీరే తీసుకోనంటే ఎలా అని కోపంగా చూచాను.

అతను నా వంక కొరకొరా చూచి దిగా లుగా మళ్ళీ షెల్ఫులో ఆ స్పెషల్ ప్లేస్‌లో పెట్టాడు మరెవ్వరి కివ్వడానికో. చిల్లర తీసుకొని బయటపడ్డాను.

లీలగా 'అంతులేనికథ' సినిమా గుర్తు కొచ్చింది.

●

---

పోలీసు ఠాణా దగ్గర. హెడ్‌కానిస్టేబుల్ పాపారావు, కునుకుపాట్లు పడకుండా గంటకోసారి ప్రక్కగావున్న పాకలో ఫ్రీగా టీ త్రాగి మరీ డ్యూటీ స్ట్రిక్ట్‌గా చేస్తు న్నాడు. అప్పుడప్పుడు తన బైనాక్యులర్ కళ్ళతో రోడ్ చివరవరకు చూస్తున్నాడు. అప్పుడే మలుపుతిరిగి యిటుగా వస్తున్న వాన్‌ని చూచేసరికి పాపారావు ముఖం వెయ్యికాండిల్స్ బల్బులా వెలిగింది.ఆ వాన్ నెంబరు తనకుగుర్తే. ప్రతి శనివారంరాత్రి దాదాపుగా ఇదే సమయాన్కి ఇటుగా వెళుతుంది. ప్రతిశనివారం కావాలనే డ్యూటీ ఇక్కడ వేయించుకొంటున్నాడు.

వాన్ దగ్గరగా వచ్చి ఆగింది. అందులో నుంచి నల్లసూటు వేసుకున్నవ్యక్తి క్రిందికి దిగి పాపారావు దగ్గరగా వచ్చాడు. కోటులో నుంచి పర్సు తీసి. అ ం దు లో నుంచి అయిదు పచ్చనోట్లు తీసి ఇచ్చాడు.

"ఈ రోజుతో ఇక్కడ మా ప్రోగ్రాం అయిపోయింది. ఇక ఇటువైపు మాకు పనిలేదు. ఇంతకాలం మాతో సహకరించి నందుకు థాంక్స్" అన్నాడు సూటు వాలా.

పాపారావు ఆశగా మళ్ళీ పర్సు వంక చూశాడు. సూట్‌వాలా పర్సులో నుండి మరో రెండు పచ్చనోట్లు తీసి "ఇది బక్షీస్" అని పాపారావుకి ఇచ్చి వాన్‌లో కూర్చు న్నాడు.

పాపారావు సెల్యూట్ చేశాడు.

ఆ వూరిలో వయసొచ్చిన ఆడపిల్లలు అంతర్థానమవుతున్నారు. ఊరంతా గగ్గో లుగా వుంది. ప్రజలు పోలీస్‌డిపార్ట్‌మెంటుని దుయ్యబడుతున్నారు. తల్లితండ్రులు తమ పిల్లల్ని బయటికి పంపడాన్కి భయపడు తున్నారు. ఊరిచివర పోలీస్ చెక్‌పోస్టు పెట్టారు. ఏవాహనమైనా ఊరినుండి బయ టకు వెళ్ళాలంటె ఆ త్రోవగుండానే వెళ్ళాలి.

ఆ వాన్‌లో ఆడపిల్లలు పై రాష్ట్రాలకు రవాణా చేయబడుతున్నారనే విషయం పాపా రావుకితప్ప వేరెవరికీ తెలియదు.

పాపారావుకి చెప్పరానంత సంతోషంగా వుంది. ఈ డ్యూటీవల్ల దాదాపుగా అయిదు వేలు సంపాదించాడు. పెద్దమ్మాయి పెళ్ళి చేయొచ్చు. అందుకే ముహూర్తాలు వచ్చే నెల పెట్టుకొన్నారు. కాని అంతలోనే యిక ఆ వాన్ యిటువైపు రాదని గుర్తుకొచ్చి ఎంతో విచారం కలిగింది. మరో రెండు




నెలలు ఈ వ్యాపారం జరిగుంటె రెండవ అమ్మాయి పెళ్ళి కూడా చేసుందేవాడిని అను కొన్నాడు.

ఇంటికి చేరుకొన్న పా పా రా వు కి కంగారుపడుతూ భార్య ఎదురొచ్చింది.

గుడికి వెళ్ళిన పెద్దమ్మాయి ఇంకా తిరిగి రాలేదంది. టైము అప్పుడే రాత్రి పద కొండు గంటలు కావస్తున్నది. పాపారావు కంగారుగా, గుడి దగ్గరకు పరుగెట్టాడు. గుడి తలుపులు మూసి వున్నాయి. గుడి మెట్లమీద ప్రక్కగా కూర్చొని కునికిపాట్లు పడుతున్న బిచ్చగాడ్ని అరాతీశాడు. పసుపు లంగా, తెల్లవోణీ వేసుకొన్న ఒకమ్మాయి కంగారుగా వేన్ ఎక్కడం చూశానన్నాడు.

వాన్ రంగు కూడా చెప్పాడు. పాపారావుకి ముచ్చెమటలు పోశాయి. సందేహంలేదు, ఆ అమ్మాయి తన పెద్దకూతురు. ఆ వేన్., అదే వేన్. ఇందాక ఊరు దాటిపోయిన వాన్‌లో తన కూతురు... కూడా వుందన్న మాట. అంతే! పాపారావు స్పృహతప్పి నేలమీద పడిపోయాడు.

●

చిత్తజల్లు సూర్యకళ